# నగరంలో ఏసీటీ ఫైబర్‌నెట్ సేవలు

**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు:** ఫైబర్ టు హోస్ అనే సాంకేతిక పరిజ్ఞానంతో బ్రాడ్ బ్యాండ్ రంగంలో అగ్రగామిగా ఉన్న ప్రముఖ ఇంటర్‌నెట్ సేవల సంస్థ ఏసీటీ తన సరికొత్త బ్రాండ్ బ్యాండ్ సేవ ఏసీటీ ఫైబర్‌నెట్‌ను లాంఛనంగా ప్రారంభించింది. గ్రూప్ సీఈఓ మ ల్లాడి బాల ఈ మేరకు నగరంలో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యంగా వేగంగా అంటే 60 ఎంబిపిఎస్ వేగాన్ని ఈ నెట్ సేవలు కల్గివుంటాయన్నారు. త్వరితగతిన ఇంటర్‌నెట్ సేవలు అందుకొనే వారికి ఇది వర ప్రసాదంగా భావిస్తున్నట్లు చెప్పారు. 18 నెలల అవధిలోనే 10 లక్షల మంది ఖాతాదారులు తమ ఇంటర్‌నెట్ సేవలను వినియోగిస్తున్నారని ఆయన వెల్లడించారు.